# విద్యార్థులు సంకల్పంతో చదివి లక్ష్యాలను సహకారం చేసుకోవాలి

**● నాగర్‌కర్నూల్ జిల్లా ఉదయ్‌కుమార్**

**కల్వకుర్తి/వెల్దండ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** విద్యార్థులు సంకల్పంతో చదివి లక్ష్యాలను సహకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్ పేర్కొన్నారు. కల్వకుర్తి మండలం జేపీనగర్‌లోని బాలుర, బాలికల సాంఘీక సంక్షేమ వసతి గృహం, వెల్దండ మండల కేంద్రంలోని బాలికల సోషల్ వెల్ఫేర్ వసతి గృహాన్ని పరిలనకు వచ్చిన కలెక్టర్ ఉదయ్ కుమార్‌కు విద్యార్థులు డప్పు మేళాలతో ఘన స్వాగతం పలికారు. పాఠశాలలోని తరగతి గదులు, కిషెన్ షెడ్, స్టోర్ రూంలను పరిశీలించారు. పాఠశాల విద్యార్థులతో పాటు కళాశాల నడుస్తుండటంతో ఎక్కువ మొత్తంలో విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. విద్యార్థులు ఉదయం పూట చదువుకున్న తరగతి గదిలోనే రాత్రికి నిద్రిం చాల్సి వస్తున్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. గదులకు కిటికిలుతలుపులు లేకపోవడంతో వాటిని బిగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల, కళాశాలల విద్యార్థులకు కావాల్సిన మౌలి క వసతులను కల్పించేందుకు అవసరమైన ప్రణాళికలు తయారు చేసి ఇవ్వాల్సిందిగా కలెక్టర్ ఉదయ్ కుమార్ విద్యాశాఖ ఏఈ కోటేశ్వర్‌రావును ఆదేశించారు. కల్వకుర్తి, వెల్దండల్లో లా ్యబ్ ో లేకపోవ డంతో ల్యాబ్‌ల పరిశీలనకు ఏర్పాటు చేస్తామన్నారు. బాలుర, బాలికల వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, ఆర్డీఓ రాజేష్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనా ర్ధన్‌రెడ్డి, ఆరీసీఓ వనజ, వెల్దండ తహసీల్దార్ చంద్రశేఖర్, సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీఓ మోహన్‌లాల్, ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య, సర్పంచ్‌రామకృష్ణ, నాయకులు నారాయణ నాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.



వెల్దండలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్



విద్యార్థినులతో జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్

# మహబూబ్‌నగర్ వార్త



**నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట**

# విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించరాదు

**● విద్యార్థులు అస్వస్థతకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలి: జిల్లా అదనపు కలెక్టర్ కె. చంద్రారెడ్డి**

**నారాయణపేట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** విద్యార్థులు అస్వస్థతకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ కె. చంద్రారెడ్డి అన్నారు. బుధవారం కలెక్టోరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కె. చంద్రారెడ్డి కస్తూర్బా పాఠశాల స్పెషలాఫీసర్, బిసి, ఎస్సీ హాస్టల్ వార్డెన్‌లు, ప్రిన్సిపల్, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి వారికి హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్న విద్యార్థులు అస్వస్థతకు గురి కాకుండా నిర్వాహకులు అప్రమత ్తంగా ఉండాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని పరిసరాలను పారిశుద్ధ్య కార్మికుల ద్వారా ఎప్పటికప్పుడు చెట్ల పాదులకు విష పురుగులు రాకుండా తొలగించే చర్యలు చేపట్టాలని సూచించారు. హాస్టళ్లలో మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలన్నారు. వంట చేసే వారు శుభ్రంగా ఉండేలా తలకు హెడ్‌క్యాప్, చేతులు వంట చేసేటప్పుడు శుభ్రతలను పాటించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే వంటగదిని రోజువారిగా పరిశుభ్రపరచుకోవాలని వండటానికంటే ఒక్కరోజు ముందే బియ్యాన్ని పరిశీలించి శుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. కూరగాయలు నాణ్యతగా ఉండేలా చూడాలని నాణ్యత లేకపోతే ఏజెన్సీ వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడ కూడా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించరాని త్రాగునీటిని మిషన్ భగీరథ ద్వారా అందించాలని విద్యార్థులకు తాగడానికి గోరువెచ్చని నీళ్లను ఇవ్వాలని సూచించారు. వాటర్ ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ ద్వారా శుభ్రపరచుకోవాలని సూచించారు. నీటి కలుషితం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులకు కూడా శుభ్రతపై అవగాహన కల్పించాలని హాస్టళ్లలో వారిద్వారానే కొన్ని పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని వారికి వారు పరిశుభ్రతను పాటించేటట్లు సూచనలు ఇవ్వాలని ఇక్కడ నేర్చుకున్నది ఇంటికి వెళ్లి తరువాత కూడా వాళ్లు తమ ఇంటి పరిసరాలను స్వయంగా పరిశుభ్రంగా ఉంచుకుంటారని వాళ్లు ఒకరికి ఆదర్శంగా ఉంటారని తెలిపారు. హాస్టళ్లలో సౌకర్యాలపై జిల్లా అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తప్పనిసరిగా వంటకాలను పరిశీలించాలని వాటి నాణ్యతను తిని పరిశీలించాలన్నారు. విద్యార్థుల విషయంలో అజాగ్రత్త వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు కృష్ణమచారి, మురళి, కన్యాకుమారి, దేవసేన, పద్మనాలని, హాస్టల్ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి

# గర్భిణీలకు సరైన పౌష్టికాహారం అందించాలి

**● గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**గద్వాల సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** బుధవారం మల్దకల్ మండలం అమరవాయి, పాల్వాయి గ్రామాలల్లో అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీచేశారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు సరైన పౌష్టికాహారం అందించేందుకు పోషణ మాసం ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. అమరవాయి గ్రామంలోని 3వ అంగన్‌వాడి కేంద్రం పోషణ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ పోషణ అభియాన్ సెప్టెంబర్ 1 నుండి 30 వరకు నిర్వహిస్తుందని ఇందులో గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తుందని తెలిపారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ల కేంద్రాలను సందర్శించి లోటుపాటులను సరిచేయాలని అన్నారు. గ్రామాలల్లోపోషణఅభియాన్ కార్యక్రమాన్ని జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, మహిళ సంఘాల సభ్యులు భాగ్యసాములై నిర్వహించాలన్నారు. గర్భిణీలకు, బాలింతలకు తృణా దాన్యాలు, ఆకుకురాలు లాంటి పౌష్టికాహారాన్ని అందజేయలన్నారు. బరువు తక్కువ పిల్లలను గుర్తించి సరైన పౌష్టికాహారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అమరవాయిలో తీవ్రలోపం, అతితీవ్రలోపం క్రింద గుర్తించి పిల్లలకు తప్పని సరిగా బాలమృతం ప్లెస్ అందిజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈవిషయంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రతి రోజు అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలమృతం ప్లెస్ ఉదయం, సాయంత్రం పిల్లలకు ఇవ్వలన్నారు. అంగన్‌వాడీ కేంద్రం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని కంపచేట్లు ఉంటే తొలగించాలని సర్పంచుకు ఆదేశించారు. గర్భావతులు పండ్లు, ఆకుకురాలు ఐరన్ ఉండే విధంగాపౌష్టికాహారం ఉండే విధంగా తీసుకోవాలని కాన్పు, కాన్పు మద్య కనీసం రెండు సంవత్సరాలు ఉండేలా చూసుకోవాలని గర్భవతులకు ఆదేశించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందజేసే సరుకులను గర్భవతి ద్వారా అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం రావడంలేదని దొడ్డి బియ్యం వస్తున్నాయని వారు తెలిపారు. అనంతరం బిఎల్‌ఓలతో మాట్లాడుతూ ఓటరు కార్డులకు ఆదార్ అనుసంధానం ఎంతమందిని చేసారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఒక వ్యక్తి ఆధార్ నెంబర్ తీసుకోని స్వయంగా ఓటరు ఐడి కార్డుకు ఆధార్ అనుసంధానం చేశారు. అమరవాయిలో ఉన్న ప్రాథమిక ఉన్న పాఠశాలను తనిఖీ చేశారు. మద్యాహ్న బోజనాన్ని పరిశీలించి పిల్లలకు ఆకుకురాలు పెట్టాలని ప్రధానోపాధ్యాయు లను ఆదేశించారు. తదానంతరం పాల్వాయి గ్రామ అంగన్‌వాడీ కేంద్రాన్ని మరియు ఉన్న ఉన్నత పాఠశాలను ప్రాథమిక పాఠశా లను తనిఖీచేశారు. పాఠశాలలో కిచెన్ షేడ్ మరియు మరుగు దొడ్లు పరిశీలించారు. బోజనం చేయడానికి డైనింగ్ హాల్ ఏర్పా టు చేసేందుకు చర్యలు తీసుకోవాలనిఆదేశించారు. బోజనం న్యాయవంతంగా వండ పెట్టిలని వంట ఏజెన్సికి ఆదేశించారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ నాయకులు

**బాలానగర్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మోతిఘన్‌పూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీలతో పాటు టిఆర్ఎస్ పార్టీ నుండి నాయకులు, కార్యకర్తలు బుధవారం దాదాపు 200ల మంది కాంగ్రెస్ పార్టీలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా ఎర్రశేఖర్ మాట్లాడుతూ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయ మని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీలో మాజీ సర్పంచ్ మల్లేష్, నరసింహారెడ్డి, ప్రేమ్‌చారి, అమరేందర్, పెంట్యానాయక్, మాజీ వార్డు మెంబర్ లక్ష్మి, నారాయణ, చౌదయ్య, మల్లేష్ తదితరులు చేరారు.



## విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

**-కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్**

**కల్వకుర్తి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎమెమ్మెప్య జైపాల్‌యాదవ్ అన్నారు. కల్వకుర్తి జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో బుధవారం నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు ప్రదర్శించిన పరేడ్‌ను వీక్షించి ఆటల పోటీలను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి యువత యువకులు ఆటలు వదిలేసి చరవాణి చుట్టు తిరుగుతూ కాలం గడుపుతున్నారని, ప్రతి విద్యార్థి మైదానంలో ఆటలు ఆడటం ద్వారా శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందుతారన్నారు. కార్యక్రమంలో ఆర్‌సీఓ లింగయ్య, ప్రిన్సిపాల్ సరిత వెంకటేశ్వర్లు, యామిని, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, కౌన్సిలర్లు సూర్య ప్రకాష్‌రావు, శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు మనోహర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్, పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు విజయ్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాలయ్య, నాయకులు మధు, జంగయ్య, మల్లేష్, ఆంజనేయులు, శేఖర్‌రెడ్డి, రుక్కయ్య, శ్రీకాంత్, పాండు, కిశోర్, అనిల్ తదితరులు ఉన్నారు.

## ఆసరతో పేదల ఆత్మగౌరవం పెంచిన సీఎం కేసీఆర్

**కల్వకుర్తి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆసరా పథకంతో పేదల ఆత్మగౌరవాన్ని పెంచారని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొన్నారు. కల్వకుర్తి మున్సిపల్‌లో 4వ వార్డులోని లబ్ధిదారులకు మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం చేతుల మీదుగా పెన్షన్ కార్డులను అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేదల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఆసరా పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. వృద్ధులకు, వితంతవులకు, వికలాంగులకు, ఒంటరి మహిళ, నేతన్న, బోదకాల, డయాలసిస్ బాధితులకు ఆసరా పథకాన్ని అమలు చేస్తూ గొప్ప మానవత వాదిగా నిలుస్తున్నారని ఆయన కొనియాడారు. ఆర్థిక భారం పడిన సీఎం కేసీఆర్ ఇచ్చిన మాటలకు కట్టుబడి 57 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరికి ఫించన్లు ఇచ్చిన సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. పీసీఎస్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, హన్మనాయక్, కమీషనర్ జాకీర్ అహ్మెద్, వార్డు ప్రత్యేకాధికారి రాజు తదితరులు ఉన్నారు.

## 45వ రోజుకు చేరిన విఆర్ఎల సమ్మె

**చిన్నచింతకుంట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** అసెంబ్లీ సాక్షిగా విఆర్ఎలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ రాష్ట్ర విఆర్ఏ జెఏసి పిలుపు మేరకు విఆర్ఎలు చేపట్టిన నిరసన సమ్మె బుధవారం 45వ రోజుకు చేరుకుంది. తహసిల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె చేపడుతున్న ప్రభుత్వం విఆర్ఎల సమ్మె పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై విఆర్ఎల సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విఆర్ఎలు బైక్ర్యాలీ నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మండల విఆర్ఎల సంఘం అధ్యక్షులు కె. రాములు మాట్లాడుతూ విఆర్ఎలచే ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకున్న వారిని ఉద్యోగులుగా గుర్తించి పేస్కేల్ ద్వారా జీతాలు ఇవ్వాలని అర్హత కలిగిన విఆర్ఎలకు పదోన్నతులు కల్పించి అదేవిధంగా 55 సంవత్సరాలు దాటిన విఆర్ఎల కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో మండల విఆర్ఎల సంఘం నాయకులు దేశన్న, కావలి రాజు, నాగరాజు, భీమన్న, రఘు, శ్యాం, మణెమ్మ, రాజేశ్వరి, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేద్దాం

**పెబ్బేరు, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేద్దామని తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసిందని వనపర్తి జడ్పీ చైర్మెన్ ఆర్. లోక్‌నాథ్ రెడ్డి అన్నారు. బుధవారం పెబ్బేరు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఆవుల శైలజ కురుమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన జడ్పీ చైర్మెన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. రైతాంగానికి అనేక పథకాలు ప్రవేశ పెట్టిందని ఆయన అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామ పంచాయితీలకు అభివృద్ధి కోసం రూ.20లక్షల నిధులు మంజూరుకు హామీ ఇచ్చారని అందులో భాగంగా రూ.10 లక్షలు ప్రొసిడింగ్ గ్రామ పంచాయితీలకు అందాయని అన్నారు. గ్రామాల్లో పారిశుద్యం పనులు పకడ్బందీగా చేపట్టాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని ఏమైనా నిధులు అవసంఉన్న జిల్లా పరిషత్ నుండి ఇస్తామన్నారు. గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు కలిసికట్టుగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. అందరికి పింఛన్లు వచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆన్‌లైన్ సమస్యల వల్ల ఆలస్యం జరిగి ఉండవచ్చని జడ్పీ చైర్మెన్ అన్నారు. సమావేశంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, జడ్పీటీసీ పెద్దింటి పద్మావతి వెంకటేష్, వైస్ ఎంపీపీ కోట్ల బాలచంద్రారెడ్డి వివిధ శాఖల అధికారులు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# బాదేపల్లి రైల్వే బ్రిడ్జిని వెంటనే ప్రారంభించాలి

**-ప్రమాదాలకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బాధ్యత వహించాలి: టిపిసిసి కార్యదర్శి, జడ్చర్ల నియోజకవర్గ సమన్వయకర్త జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి**

**జడ్చర్ల, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** బాదేపల్లి రైల్వే స్టేషన్‌గేట్ వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడం వల్లనే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ ప్రమాదాలతోనైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని టిపిసిసి కార్యదర్శి, జడ్చర్ల నియోజకవర్గ సమన్వయకర్తజనుంపల్లి అనిరుధ్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం బాదేపల్లికి చెందిన వడ్డే వినయ్ చెవిలో ఇయర్‌ఫోన్స్ పెట్టుకుని ట్రాక్ దాటుతూ ప్రమాదం బారిన పడి ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో అనిరుధ్‌రెడ్డి స్పందించారు. ప్రజలు బాదేపల్లి నుంచి వివిధ గ్రామాలకు ప్రయాణించాలన్నా, వివిధ అవసరాల నిమిత్తం బాదేపల్లి రైల్వేగేట్ దాటాల్సి ఉంటుందని, దీంతో నిత్యం ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపైనే రైల్వే ట్రాక్ ఉండడం, ఈ పక్కనుంచి ఆ పక్కకు వెళ్లే క్రమంలో రైల్వే ట్రాక్ దాటుతుండగా తరచూ ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఈ క్రమంలో గత కొన్ని నెలల క్రితం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైల్వేగేటు నిర్మా ణం చేపట్టాలని తానే స్వయంగా దీక్ష చేశానని గుర్తు చేశారు. ఈ సందర్భంగా అధికారులుబ్రిడ్జి మంజూరు అయినట్లు నామమాత్ర పత్రాలు చూపించి త్వరలోనే బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడతామని అన్నారు. నెలలు గడుస్తున్నా బ్రిడ్జి నిరా ్మణ పనులు చేపట్టలేదని, ఇదే విషయంలో సంబంధిత అధికారులను ఎన్నిసార్లు ప్రశ్నించిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దీనిపై దృష్టి పెట్టకపోవడం సిగ్గుచేటుగా ఉందన్నారు. ఈ ప్రమాదాలకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకుని, రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. లేదంటే భవిష్యత్ కార్యాచరణ తీసుకుని బ్రిడ్జి పనులు మొదలు పెట్టేంతవరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు.



# గురుకులాల్లో తల్లిదండ్రుల భాగస్వామ్యం

**-జడ్పీ చైర్‌పర్సన్ కె. వనజ ఆంజనేయులుగౌడ్**

**మక్తల్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** స్వచ్ఛ గురుకుల్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మక్తల్ పట్టణంలోని నారాయణపేట రోడ్డులో గల ఉట్కూర్ గురుకులాన్ని జడ్పీ చైర్‌పర్సన్ కె. వనజ ఆంజనేయులుగౌడ్ తనిఖీ చేశారు. కార్యక్రమంలో స్వచ్ఛ గురుకుల పోస్టర్‌ను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ మన తెలంగాణ ప్రభుత్వం ఈ మధ్య కాలంలో ట్రైబల్ వెల్ఫేర్ గురుకులాలలో విద్యార్థినిలు అస్వస్థతకు గురైన సందర్భాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ స్వచ్ఛ గురుకుల్ కార్యక్రమాన్ని సోషల్ వేల్ఫర్, ట్రైబల్ వెల్ఫేర్ గురుకులాలలో 5వ తారీఖు నుంచి 11వ తేదీ స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహిస్తుందని ఈ వారం రోజులలో గురుకులాలలో ఉన్న సమస్యను గుర్తించడానికి విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వామ్యం చేయడం జరుగుతుందని, గురుకులాలలోని పరిసరాలు, తరగతి గదులు, వంటగదులు, డైనింగ్ హాల్, విద్యార్థుల గదులు, మరుగుదొడ్లు, ఆట స్థలాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిశుభ్రంగా ఉంచడం కోసం ఒక్క రోజు ప్లంబర్ వర్క్, ఎలక్ట్రిషియన్ వర్క్స్, కార్పెంటర్ వర్క్స్, తాగునటి సరఫరా ట్యాంకులను శుభ్రం చేసి బ్లీచింగ్ వేయడం, ఆహారం, మంచినీరు, సమస్యలు లేకుండా చూడడం గురించి ప్రభుత్వమే మన గురుకులానికి వచ్చి సమస్యలు తెలుసుకుని వెంటనే ఈ వారం రోజుల వ్యవధిలో పరిష్కరించడానికి ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని, కావున ఈ వారం రోజులు అధికారులు, ప్రజాప్రతినిధులు దగ్గర ఉండి గురుకులాలలో ఏమైనా మరమ్మతులు, సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరించుకోవాలని కోరడం జరిగింది. ఈ స్వచ్ఛ్ గురుకుల కార్యక్రమంలో భాగంగా మన గురుకులాలను ఎలా శుభ్రపరచుకుంటున్నామో, అదేవిధంగా సంవత్సరం పొడవునా శుభ్రంగా ఉంచుకోవాలని ఆహారం, త్రాగునీరు విషయంలో ఏమైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మీడియా మిత్రులు కూడా కార్యక్రమంలో భాగంగా ఈ వారం రోజులు గురుకులాలను సందర్శించి ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకుని వస్తే వెంటనే మేము పరిష్కరిస్తామని తెలిపారు.



స్వచ్ఛ్ గురుకుల్ డ్రైవ్ పోస్టర్లను విడుదల చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్

## పార్టీలకు అతీతంగా ఆసరా పింఛన్లు

**◆ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి**

**కొత్తకోట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** కన్న కొడుకై ఆసరా తో కంటికి రెప్పలా కాపాడుకునే గుణం ఉన్న నేత మన ముఖ్యమంత్రి కేసీఆర్. భరోసా ఇస్తూనే అన్ని వర్గాల అభివృద్ధి, బంగారు తెలంగాణ స్వప్నం ఆయన లక్ష్యం చేస్తున్నాడని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నిర్విన్, రామనంతపురం గ్రామంలో బుధవారం నూతన పెన్షన్లు, సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయమని, ప్రత్యేక రాష్ట్రం సిద్ధించాకే 20 లక్షలుగా ఉన్న పెన్షన్ల సంఖ్యను 40 లక్షల మంది లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు, 65 సంవత్సరాల నుండి 57 సంవత్సరాలకు తగ్గించి మరో 10 లక్షల మందికి కొత్తగా పెన్షన్లు సుమారు 50 లక్షల మందికి ఆసరా పింఛన్లు అందజేస్తూ ఆదుకుంటున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం 50 లక్షల మందికి ఏడాదికి 12 కోట్ల రూపాయలను ఇస్తున్నామన్నారు. బీజేపీ పాలిత, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో 100 నుంచి 500లకు మించడం లేదని వివరించారు. మ్యానిఫెస్టోలో లేని ఎన్నో పథకాలను అమలు చేస్తున్న మహోన్నతమైన వ్యక్తి సీఎం కేసీఆర్ అని అన్నారు. నిర్వేన్ గ్రామానికి పాతవి 160, కొత్తవి 35 మందికి, రామనంతపురం గ్రామానికి పాతవి 185, కొత్తవి 25 అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అంతకుముందు గ్రామంలో సర్పంచ్ విశ్వనాథం ఫోటోకాల్ పాటించలేదని సమావేశంలో అసంతృప్తి చెంది ప్రసంగిస్తుండగా కొంత మంది టీఆర్ఎస్ నాయకులు పోలీసులు కలగజేసుకొని ఎలాంటి ఘర్షణ లేకుండా సర్పంచ్‌ని పోలీసులు ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు పింఛన్ కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల

## పేదలకు అండ సీఎం రిలీఫ్ ఫండ్

**కల్వకుర్తి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఎంపీ రాములు తెలిపారు. కల్వకుర్తి మండలం గుండూర్ గ్రామానికి చెందిన కవితకు ఎంపీ సహకారంతో మంజూరైన రూ.20 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎంపీ రాములు తన క్యాంప్ కార్యాలయంలో బాధితుడికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాల్లో గాయపడ్డ వారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందని ఆయన తెలిపారు.



## ప్రాణం తీసిన ఇయర్‌ఫోన్ మోజు

**-పట్టాలు దాటుతున్న యువకుడిని ఢీకొన్న గూడ్స్‌రైలు**

**జడ్చర్ల, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** ఇయర్ ఫోన్స్ పెట్టుకుని నిర్లక్ష్యంగా రైలుపట్టాలు దాటుతున్న యువకుడిని గూడ్స్ రైలు ఢీకొన్న సంఘటన బుధవారం జడ్చర్లలో నెలకొంది. మున్సిపాలిటీ పరిధిలో ఈ సంఘటన వెలుగు చూసింది. జడ్చర్ల మున్సిపల్ పరిధిలోని బక్కరావు కంపౌండ్‌కు చెందిన వడ్డె వినయ్‌కుమార్ (19) చెవిలో ఇయర్‌ఫోన్స్ పెట్టుకుని సెల్‌ఫోన్ చూస్తూ మూసి ఉన్న రైల్వే గేట్‌దాటే ప్రయత్నంలో ఉండగా గూడ్స్ రైలు అటుగా వచ్చింది. అక్కడికి కొంత దూరంలో ఉన్న రైల్వే సిబ్బంది, స్థానికులు అది గమనించి యువకుడిని అలర్ట్ చేసే ప్రయత్నం చేసినప్పటికి ఇయర్‌ఫోన్స్ వల్ల వినబడలేదు. ఈ లోపు గూడ్స్ రైలు ఢీకొనడం, యువకుడు అక్కడికక్కడే మరణించడం చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకోవడంతో రోదనలు మిన్నంటాయి.



మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

## మారెడ్డిపల్లి వాగులో వ్యక్తి గల్లంతు

**-కొనసాగుతున్న గాలింపు చర్యలు**

**మదనపురం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** సరళాసాగర్ రెండు సైఫన్లు, కానాయపల్లి శంకర సముద్రం షెటరు తెరవడంతో గత రెండు రోజులుగా మదనాపురం మారెడ్డిపల్లి వాగు ఉధృతంగా ప్రవహిస్తున్న విషయం తెలిసిందే. మదనాపురం శివారులోని రైల్వే గేట్ సమీపంలో మంగళవారం రాత్రి ఆత్మకూరు పట్టణానికి చెందిన ఆకుల కురుమూర్తి అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తూ గల్లంతైయ్యాడు. విషయం తెలుసుకున్న అధికారులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని ఎంత ప్రయత్నించినా ఫలితం కనిపించలేదు. బుధవారం ఉదయం నుండి తహసిల్దార్ నరేందర్, ఎస్ఐ మంజునాథ్ రెడ్డి లు ఎప్పటికప్పుడు పరిస్థితి గమనిస్తూ మత్స్యకారులు, స్థానిక ఈత గాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. రామన్‌పాడు ప్రాజెక్టు శివారులో గల్లంతైన వ్యక్తికి సంబందించిన ఐడీ కార్డు, టిఫిన్ బాక్స్, హెల్మెట్ మత్స్యకారులకు లభించడంతో అధికారులకు అందజేశారు. సాయంత్రం వరకు వెతికినా, వరద ఉధృతి ఎక్కువగా ఉండడంతో కురుమూర్తి ఆచూకీ లభించలేదు. గజ ఈతగాళ్లతో మరోసారి చర్యలు చేపడుతామని తహసిల్దార్, ఎస్ఐ తెలిపారు. తన భర్త ఆచూకీ కోసం కురుమూర్తి భార్య రాణి మదనాపురం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఎవరు కూడా వాగులు, చెరువులు దాటడానికి సాహసం చేయవద్దని వాహనదారులకు అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీటీ అశోక్, ఆర్ఐ భాస్కర్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ కురుమయ్యగౌడ్, కానిస్టేబుల్ శివారెడ్డి, ఖాజా, రాములు ఉన్నారు.

## గ్యాస్‌కు బదులు సిలిండర్ కుండలో నీళ్లు!

**-నివ్వెరపోయిన వినియోగదారుడు**

**తెల్కపల్లి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** గ్యాస్‌కు బదులుగా సిలిండర్ కుండలో నీళ్లు ఉండడంతో వినియోగదారుడు విస్మయం వ్యక్తం చేసిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. బాధితుడు గ్రామస్తులు అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గౌరారం గ్రామానికి చెందిన షబ్బీర్ అనే వ్యక్తి తెల ్కపల్లి మండల కేంద్రంలోని హనుమాన్ ఇండియన్ గ్యాస్‌లో సిలిండర్ కొనుగోలు చేయగా కొద్ది రోజులకే సిలిండర్ అయిపోవడంతో అనుమానం వచ్చిన వినియోగదారుడు సిలిండర్ వెయిట్ చూడగా బరువు ఉండడంతో పరిశీలించి చూడగా ఇండియన్ గ్యాస్ సిలిండర్‌లో సగం బిందెడు నీళ్లు ఉండడం చూసి గ్రామస్తులు విస్మయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిలిండర్ ధరలు విపరీతంగా పెంచి నాణ్యత లేకుండా గ్యాస్‌కు బదులు నీళ్లు ఉండడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పరిశీలన చేసి ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఈ విషయంపై డీలర్‌ను సంప్రదించగా బాధితుడికి మరో సిలిండర్ ఇస్తానని తెలిపారు. ఈ విషయంపై తహసిల్దార్‌ను అడగగా మా దృష్టికి రాలేదని తెలిపారు.



సిలిండర్ కుండ నుంచి వస్తున్న నీళ్లు

## అర్హులందరికి పింఛన్లు ప్రభుత్వం అందిస్తుంది

**ఇటిక్యాల, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** గ్రామాలలోని అర్హులైన వారందరికి తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ పింఛన్లను అందిస్తుందని వావిలాల ఎంపిటిసి లతాచంద్రగౌడ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ కొత్తగా పింఛన్లు మంజూరు చేయడంతో వావిలాల గ్రామానికి 49 పింఛన్లు మంజూరు కావడంతో బుధవారం గ్రామ పంచాయతీ దగ్గర 49 మంది లబ్దిదారులకు ఎంపిటిసి, ఉపసర్పంచ్ ఆంజనేయులు, టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షులు శివకేశవరెడ్డి ఆధ్వర్యంలో లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా చంద్రగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన వారందరికి పింఛన్లు మంజూరు చేస్తుందని ఎవరికి ఎలాంటి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని ఉచితంగానే అర్హులైన వారందరికి పింఛన్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని వివరించారు.

## సబ్సిడీ రుణాలపై అవగాహన కల్పించాలి

**నారాయణపేట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** స్వయం ఉపాధికై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఇస్తున్న సబ్సిడి రుణాలతో వివిధ రకాలైన వ్యాపారాలు చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యవంతులను చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ కె. చంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇండస్ట్రీస్ డిపార్టుమెంట్ ద్వారా ఏర్పాటు చేసి టీఎస్ ఐపాస్, టీ ప్రయిడ్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా టిప్రయిడ్ ద్వారా 50 ఎస్సీ యూనిట్లకు, 40 ఎస్టీ యూనిట్లు, 2 పిహెచ్‌సి కేటగిరి యూనిట్లకు సబ్సిడి మంజూరు చేశారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగం, లేబర్ డిపార్టుమెంట్ తదితర శాఖల ద్వారా ప్రజలకు వ్యాపార రంగంలో అవసరమైన శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి వివిధ రకాలైన వ్యాపార యూనిట్లు నెలకొల్పే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యురెడ్డి

**రాజాపూర్, సెప్టెంబర్7 ప్రభాతవార్త:** మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన పందుల బాలమణి (35) అకస్మాత్తుగా మరణించారు. మృతికి సంతాపం తెలిపిన చింపోడ్ అభిమన్యురెడ్డి అంత్యక్రియల ఖర్చుల కోసం కుటుంబ సభ్యులకు రూ. 5 వేల ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందిచండం జరిగింది. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శంకర్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, పోలేపల్లి నర్సింలు, కిశోర్‌రెడ్డి, చంటి, మల్లయ్య, శ్రీను, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం

**శ్రీరంగాపురం,సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో సప్తాంగ సందర్భంగా అన్నదాన కార్యక్రమం స్థానిక సర్పంచ్ బి.వినిలారాణి కురుమయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఆంజనేయస్వామికి ఉదయానే పాలభిషేకం, ఆకుపూజ, మంత్ర పుష్పం నిర్వహించారు. అనంతరం పల్లకిలో ఉత్సవమూర్తులను కూర్చోబెట్టి మేళ తాళలతో మంగళవాయిద్యాలతో కలశములతో ఆంజనేయస్వామి ఆలయం నుండి శ్రీరంగనాథ ఆలయం వరకు వెళ్లి అక్కడి నుండి మండల కేంద్రంలో ప్రధాన వీధుల గుండా తిరిగి మళ్లీ ఆంజనేయ స్వామి దేవాలయం వరకు పల్లకి సేవ నిర్వహించడం జరిగింది. ఆంజనేయ స్వామిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తమ కోరికలు తీర్చాలని కోరారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పూజలు కొనసాగాయి. కార్యక్రమంలో తెరాస సీనియర్ నాయకులు ఆర్.పృధ్వీరాజ్, పసుల పెంటయ్య, తెరాస గ్రామ అధ్యక్షుడు మహేష్‌గౌడ్, వార్డు మెంబర్ ఆంజనేయులు, భజన బృందం సభ్యులు, భక్తులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సాంస్కృతిక పోటీలు

**జడ్చర్ల,సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** స్వచ్ఛ గురుకుల్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల (బాలికల) చిట్టిబోయిన్‌పల్లిలో బుధవారం విద్యార్థినిలకు వ్యాస రచన, చిత్రలేఖనం, గోడచిత్రలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ భారతి నరేష్, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, కళాశాల ప్రిన్సిపల్ శిరీష, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి ఆర్థిక సాయం

**రాజాపూర్,సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** మండలంలోని గుండ్లపొట్లపల్లి గ్రామానికి చెందిన గుడిగానిపల్లి కార్తీక్ అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జడ చర్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి జనుంపల్లి అనిరుధ్‌రెడ్డికి తెలుపగా వారి మృతికి సంతాపం ప్రకటించి, అంత్యక్రియలకు ఆర్థిక సాయంగా కాంగ్రెస్ పార్టీ యువనేత, జనుంపల్లి అనిరుద్‌రెడ్డి యువసే సభ్యుల ద్వారా రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం సెక్రటరీ బాలు ముదిరాజ్, రాజేశ్వర్‌రెడ్డి, దార రాములు, బాలస్వామి, విఘ్నేష్, ఆంజనేయులు, హన్మంతు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలగణేష్ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

**మహబూబ్‌నగర్,సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ మండల పరిధిలోని కోటకద్ర గ్రామంలో బాలగణేష్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణపతి ఉత్సవాల్లో భాగంగా గ్రామ సర్పంచ్ రమ్య దేవేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మండపం వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బాలగణేష్ యువజన సంఘం సభ్యులు రామ్‌కొండ, కృష్ణంరాజు, రాజశేఖర్, శివ, రవి, సందీప్ పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు ఏర్పాటుకై కలెక్టర్‌కు వినతి

**వెల్దండ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** నూతనంగా ఏర్పడిన కంటోనిపల్లి గ్రామ పంచాయతీకి సరైన రోడ్డు మార్గం లేక ప్రయాణీకులు, వాహనదారులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల సందర్శనకు విచ్చేసిన కలెక్టర్ ఉదయ్ కుమార్‌కు వెల్దండ మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఎంపీటీసీ గుత్తి వెంకటయ్యలతో కలిసి కంటోనిపల్లి గ్రామ సర్పంచ్ రామకృష్ణ కలెక్టర్‌కు వినతి అందించారు. రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేసి ప్రయాణీకుల ఇబ్బందులు తొలగించాలన్నారు.

## గణపతి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

**కల్వకుర్తి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటి పరిధిలో నెలకొల్పిన గణపతి విగ్రహాలను నిమజ్జనం చేయుటకు హైదరాబాద్‌లోని చింతల కుంటను మంగళవారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. చింతల కుంట వద్ద నిమజ్జన ఏర్పాట్ల పనులను మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు మరియు గణపతి మంటప నిర్వాహకులు తమ యొక్క గణపతులను నిమజ్జనం చేయుటకై హైదరాబాద్ రోడ్డులోని చింతలకుంట చెరువులో నిమజ్జనం చేయాలని సూచించారు. మున్సిపాలిటి నుంచి ఏర్పాటు చేసిన చింతలకుంట చెరువులో అధికారుల సూచన ప్రకారం సమన్వయం పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ నిమజ్జనం చేయాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, వైస్ చైర్మన్ షాహేద్, సీఐ సైదులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

**గోపాల్‌పేట,సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** చదువుకొనే సమయంలో సైబర్‌నేరాల మోజులో పడి విద్యార్థులు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని ఎస్ నవీద్ సూచించారు. గోపాల్ పేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలపై దురుసుగా ప్రవర్తించడం, ఈవిటీజింగ్ చేయడం, చాటింగ్ చేయడం వంటివి చేసి కేసులు నమోదు కావడంతో భవిష్యత్ నాశనం అవుతుందని ఆయన తెలిపారు. ఇంటర్నెట్ మోజులో పడడం లాంటివి చేయవద్దన్నారు. ఎవరైనా బ్యాంకు నుండి ఫోన్ చేశామని ఓటీపీ నెంబర్ అడిగితే చెప్పవద్దని, పరిచయం లేని వ్యక్తి ఫోన్ కాల్ చేసి వివరాలు అడిగితే చెప్పవద్దన్నారు. అవసరమైతే 1930 కు ఫోన్ చేయాలని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రమాకాంత్, పీడీ సురేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు హమీద్, యాదగిరి, తదితరులు ఉన్నారు.

## జీవిత బీమా వారోత్సవాలు బహిష్కరించిన ఏజెంట్లు

**కొత్తకోట,సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** జీవిత భీమా (ఎల్ఐసి) సంస్థ వారోత్సవాలను ఏజెంట్లు బహిష్కరించి నిరసన తెలిపారు. వనపర్తి లియాపి బ్రాంచ్ అధ్యక్షుడు ఎ.మన్నెం ఆధ్వర్యంలో 7వ రోజు ముగింపు కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షుడు మన్నెం మాట్లాడుతూ పాలసీదారులకు బోనస్ పెంచాలని, జీఎస్టీ ఎత్తివేయాలని, లోన్‌పై వడ్డీ రేటు తగ్గించాలని, కోరారు. ఏజెంట్ల పట్ల ఐఆర్‌డిఎఐ చైర్మెన్ అనేక సమస్యలు సృష్టిస్తూ విబందులకు గురి చేస్తున్నారని కొనియాడారు. ఏజెంట్ల పట్ల స్పందిచకపోతే ఐఆర్‌డిఎఐ ని రెండు లక్షల ఏజెంట్లు తరలివెళ్లి ముట్టడిస్తామని హెచ్చరించారు. బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి ఎస్. కృష్ణ, కోశాధికారి పి.నరసింహ, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి, డివిజన్ పొలిటికల్ చైర్మెన్ డి.మన్యం, జాయింట్ సెక్రటరీ డి.సత్యనారాయణ గౌడ్, డివిజన్ ఏజెంట్ల వెల్ఫేర్ మెంబర్ జి.శ్యామసుందర్ గౌడ్, డివిజన్ ఈసి మెంబర్ కె.కృష్ణయ్య, సీనియర్ లియాపి నాయకులు ఎస్.నాగేంద్ర, పి.విష్ణువర్దన్ రెడ్డి, బాలీశ్వర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, శివరాజు, ఆర్‌జె ప్రభాకర్, నరసింహ,నాగేంద్ర రావు, కృష్ణ, శేఖర్, రాములు, శ్రీనివాసులు గౌడ్, ఎల్ఐసీ ఏజెంట్లు పాల్గొన్నారు.

## బృంగి ఆనంద్‌కుమార్‌కు ఘన సన్మానం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలోని పలు వార్డుల్లో మంగళవారం రాత్రి గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా వివిధ గణేష్ మండపాల వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజల్లో టీఆర్ఎస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఆనంద్‌కుమార్‌తో పాటు పలువురు ప్రముఖులను శాలువాలతో సన్మానించారు. అదే విధంగా ఉత్సవ కమిటీ సభ్యుల కోరిక మేరకు విరాళాలు అందించారు. అదే విధంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మబ్బు సాయిలు, కౌన్సిలర్లు చిన్న రాంరెడ్డి, ఏజాస్, గోరటి శ్రీనివాసులు, సతీష్, యువకులు వెంకటేష్, దున్న సురేష్, శివ, నవీన్, నాని, పరుశరాం ఉన్నారు.

## ప్రమాద బాధితుడికి రూ.10వేల విరాళం

**వెల్దండ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన వీఆర్ఎ గణేష్ మంగళవారం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బుధవారం ప్రమాద బాధితుడు గణేష్‌కు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అండగా నిలిచి మెరుగైన వైద్య సేవల నిమిత్తం ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్, చంద్రశేఖర్‌లు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో రామస్వామి, శేఖర్, జగన్, సురేష్, ఆనంద్ తదితరులు ఉన్నారు.

## విఘ్నేశ్వరునికి ఎమ్మెల్యే పూజలు

**జడ్చర్ల,సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీ 12వ వార్డు కెకె నగర్ కాలనీలో విఘ్నేశ్వరునికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీ వాసులతో కలిసి తేనేటి విందు స్వీకరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సామ రఘురాంగౌడ్, రఘుపతిరెడ్డి, నాగిరెడ్డి, పరమటయ్య, రమణయ్య, మధుసూదన్‌రెడ్డి, ఇబ్రహీం, రాజుచారి, తెరాస నాయకులు, కాలనీ యువకులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

- రైతులకు ఉచిత కరెంటు ఇచ్చే ప్రభుత్వం కావాలా.. మీటర్లు బిగించే ప్రభుత్వం కావాలా
- ప్రతి ఇంటికి సంక్షేమం.. ప్రతి ఒక్కరి ముఖంలో సంతోషం
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



మాట్లాడుతున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**గద్వాల సెప్టెంబర్7 ప్రభాతవార్త:** అన్ని వర్గాలకు ప్రజలకు అండగా నిలిచిన సిఎం కేసిఆర్ గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి గద్వాల మండలంలో కొత్త 965 ఆసరా పెంఛన్లు మంజూరు పాత పింఛన్లు 4379 మంది లబ్దిదారులను గుర్తింపు కార్డులను అందజేశారు. మొత్తం గద్వాల మండలానికి సంబందించిన 5344 గుర్తింపు కార్డులను అందజేశారు.గద్వాల నియోజకవర్గంలో గద్వాల మండలానికి సంబందించిన కేఎస్‌యస్ ఫంక్షన్ ఏర్పాటు చేసిన కొత్త ఆసరా పెంఛన్లు పంపిణి కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి,జెడ్పిచైర్మన్ సరిత తిరుపతయ్య, రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప హజరైరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ 57 సంవత్సరాలు నిండిన వారికి రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 10లక్షల పెంఛన్లు మంజూరు చేశారు.అందులో భాగంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా గద్వాల మండలానికి సంబందించిన 965 మంది అర్హులైన లబ్దిదారులకు నూతన ఆసరా పెంఛన్ కార్డులను అందజేశారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఎలాంటి మద్య వ్యక్తి లేకుండా నేరుగా ప్రజలకు లబ్ది పోందేవిధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు.ప్రజా సంక్షేమం ప్రాంత అభివృద్దే లక్ష్యంగా సిఎం కేసిఆర్ అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. వృద్దులు, వికలాంగులకు, వితంతవులు నెల వారిగా ప్రభుత్వ పించన్‌లు అందిస్తుందని ఒంటరి మహిళకు సైతం పింఛను ఇస్తున్న ఘనత తమ టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు అని తెలిపారు.గ్రామాలలో ఈ మద్యకాలం కొంతమంది వ్యక్తులు రంగురంగు వేషాలు వేసకొని మతాల పేరుతో కులాల పేరుతో ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో చిచ్చు పెట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అట్టి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.సిఎం కేసిఆర్ అంటే నాయకుడిని భవిష్యత్తులో మనమందరం మరోక్కసారి ఆశీర్వదించి కేసిఆర్‌ని గెలిపించాలని అప్పుడే ంగారు తెలంగాణ సాద్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పివైస్ చైర్మన్ సరోజమ్మ, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ రామేశ్వరమ్మ, ఎంపిపి ప్రతాప్‌గౌడ్, వైస్ ఎంపిపి దామోదర్, జిల్లా సర్పంచుల సంఘం అద్యక్షుడు మాజీద్, మండల సర్పంచుల సంఘంఅశోక్‌రెడ్డి, వివిధ గ్రామాలసర్పంచులు, ఎంపిటిసిలు, సింగల్‌విండో డైరెక్టర్స్, వ్యవసాయ మార్కెట్ యాడ్డు డైరెక్టర్ నారాయణ, తెరాస పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కేసీఆర్ వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి

### - వీఆర్ఏలకు సంఘీభావం తెలిపిన సంతోష్ నాయక్



వీఆర్ఏల సంక్షేమ నిధికి సహాయం చేస్తున్న సంతోష్ నాయక్

**రాజాపూర్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** వివిధ డిమాండ్ల విషయంలో నిరసన చేస్తున్న వీఆర్ఏల సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ పరిష్కరించాలని కోరుతూ బుధవారం రాజాపూర్ మండలం అంజమ్మ తండాకు చెందిన సంతోష్ నాయక్ తన మిత్ర బృందంతో బుధవారం వీఆర్ఏలకు సంఘీభావం తెలిపారు. తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన చేస్తున్న వారికి సంఘీభావం ప్రకటించి వెయ్యి రూపాయల వారి సంక్షేమ నిధికి సహాయం చేశారు. తనతో పాటు మరెందరో యువకులు, వ్యాపారస్తులు సంక్షేమ నిధికి సహాయం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ వీఆర్ఏలను ఇబ్బందులకు గురిచేయకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. సంక్షేమ నిధికి సహాయం చేసిన సంతోష్‌కు వీఆర్ఏలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం రాజాపూర్ మండల అధ్యక్షుడు కృష్ణయ్య, కో-చైర్మన్ సత్య నారాయణ, సెక్రటరి జనరల్ రమేష్, కన్వీనర్ రాజేశ్వరి, వీఆర్ఏలు రాము,అంజమ్మ,రాధమ్మ,జంగమ్మ, నర్సమ్మ, తిరుపతమ్మ, ఖాజా మొయినొద్దీన్, పెంటయ్య, శాంతయ్య, రాములు, లక్ష్మయ్య, నరేష్ తదితరులు ఉన్నారు.

## భోగ్యం సాములు మృతి పట్ల ప్రగాఢ సంతాపం

### -సీనియర్ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్‌రావు



మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న చింతలపల్లి జగదీశ్వర్‌రావు

**పెంట్లవెల్లి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మల్లేశ్వరం గ్రామానికి చెందిన మల్లేశ్వరం గ్రామ కాంగ్రెస్ నాయకులు భోగ్యం రాంచందర్, అన్నయ్య భోగ్యం సాములు పురుగుల మందు తాగి నాగర్‌కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రెండు రోజుల క్రితం పరమదించారు. ఈ విషయం తెలుసుకున్న కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్‌రావు బుధవారం భోగ్యం సాములు నివాసానికి వెళ్లి ఇంటి పెద్దదిక్కును కోల్పోయి శోకసంద్రంలో ఉన్నవారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేసి, వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన, కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్‌రావు,భోగ్యం సాములు కుమారులపై చదువులకు అయ్యే ఖర్చులను తానే భరిస్తానని వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కొల్లాపూర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంతారావు, మల్లేశ్వరం గ్రామ కాంగ్రెస్ నాయకులు భోగ్యం కురుమయ్య, భోగ్యం రాంచందర్, పెంట్లవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్నూర్ మోహన్‌కుమార్, రామకృష్ణగౌడ్, కొల్లాపూర్ టౌన్ కాంగ్రెస్ నాయకులు పుట్టపాగ చిన్నరాముడు, నడిమింటి వెంకట్‌స్వామి, బోయలపల్లి శేఖర్, ముక్కిడిగుండం గ్రామ పార్టీ అధ్యక్షులు బెట్టారి నాగయ్య, మల్లేశ్వరం గ్రామ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ రాగుల వెంకటేశ్వర్లు, భోగ్యం చిన్న నరసింహ నాయుడు, భోగ్యం కృష్ణయ్య నాయకుడు, బోయ నరసింహ, ముష్టిపల్లి గ్రామ వార్డు సభ్యుడు రమేష్, ముష్టిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు చిన్నమాల నర్సింహ, స్థానిక యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



జిల్లా ఉత్తమ అవార్డు పొందిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

**తెల్కపల్లి, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న మండల పరిధిలోని కార్వంగ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మురళీధర్‌రెడ్డి, తిరుమలేష్‌లను బుధవారం గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి స్వామి, ఎంపిటిసి నారాయణమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డు రావడం ఎంతో సంతోషమని గ్రామానికి మంచి పేరు తెచ్చారు అని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి పుష్పగుచ్చాలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,ఉపసర్పంచ్అమరేందర్‌రెడ్డి, పాఠశాల చైర్మన్ పులికాశన్న, గ్రామ పెద్దలు మాధవరెడ్డి, లింగస్వామి గ్రామస్తులు పాల్గొన్నారు.

**వీపనగండ్ల,సెప్టెంబర్7 ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు సమాజ అభివృద్ధిలో కీలకపాత్ర వహిస్తారని ఎంపీడీఓ కతలప్ప, మండల విద్యా శాఖ అధికారులు లక్ష్మణ్ నాయక్, జయశంకర్ లు అన్నారు. బుధవారం వీపనగండ్ల మండలంలోని గోవర్ధనగిరి ప్రాథమిక పాఠశాలలో విద్యా కమిటీ, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా 30 మంది ఉపాధ్యాయులను శాలువాపూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య అనేది విజ్ఞానం, నైతిక విలువలు మానసిక అభివృద్ధికి దోహద పడుతుందన్నారు. విద్యార్థుల సర్వతోముకాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్ రవి ప్రసాద్‌గౌడ్, ఎంపీటీసీ ఈశ్వరమ్మ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,ఆంజనేయులు, భారతి, శ్రీనివాసులు, విద్యా కమిటీ చైర్మన్ మౌలాలి,మహబూబ్‌బాషా,బి.వెంకట్‌స్వామి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఉపాధ్యాయులకు, అధికారులకు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు.

**కృష్ణ, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కృష్ణ మండల కేంద్రంలోని ఖాన్‌దొడ్డి గ్రామ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న నల్లె శివరాజ్ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఈసందర్భంగా జిల్లా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఉపాధ్యాయులు నల్లె శివరాజ్, రాజాను క్లబ్ చైర్మన్ జనార్ధన్, డీఈఓ గోవింద రాజులు, ఎంఈఓ వెంకటయ్య, ఆర్టీఓ వీరస్వామిచే పూలమాల, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ద్వారా నవ సమాజం నిర్మితమవుతుందన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం పట్ల తదితర ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

**జడ్చర్ల,సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో విశ్రాంత ఉపాధ్యాయులను బుధవారం సన్మానించారు. కార్యక్రమానికి 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రంగనాథం, ఖాజామైనొద్దిన్, కృష్ణయ్య, స్వరూపరాణి, కాంతామణి, జీవమ్మ, భాగ్యమ్మ, వనజ, సావిత్రి, కె. బాలస్వామి, శరణప్ప, తిమోతి సన్మానం అందుకుని విధి నిర్వహణలో ఎదురైన అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎస్. ప్రకాష్, ప్రధాన కార్యదర్శి నయుమొద్దిన్, శంకర్‌బాబు, ఆశీర్వాదం, జమీలబేగం, వేణుగోపాల్, శ్యాంసుందర్, ఇమాముద్దిన్, యాదగిరి పాల్గొన్నారు.



సన్మానం పొందుతున్న గోవర్ధనగిరి ఉపాధ్యాయ బృందం




ఉత్తమ ఉపాధ్యాయులు నల్లె శివరాజ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## బైక్ ర్యాలీతో నిరసన తెలిపిన విఆర్ఎలు

**లింగాల,సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** న్యాయబద్దమైన తమ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా బుధవారం లింగాలలో విఆర్ఎలు బైక్‌ర్యాలీ నిర్వహించారు. విఆర్ఎలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం ఎదుట గల దీక్ష శిబిరానికి చేరుకుని సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా విఆర్ఎ జెఎసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ 45 రోజులుగా దీక్షలు చేపట్టిన ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రావడం లేదని, తమ డిమాండ్‌నెరవేరుతాయోలేదోనని విఆర్ఎలు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ మొండి వైఖరి వీడి అసెంబ్లీలో విఆర్ఎలకు ప్రకటించిన పేస్కేల్ జిఓను విడుదల చేయాలని, అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే మర్రిపై షర్మిల ధ్వజం

**నాగర్‌కర్నూల్,సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** రాష్ట్రంలో టిఆర్ఎస్ పాలనలో అవినీతి అక్రమాలు, దోపిడీలు పెరిగాయని తెలంగాణ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిపై ధ్వజమెత్తారు. షర్మిల పాదయాత్రలో భాగంగా బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చేరుకుని జిల్లా కేంద్రంలోని ఆర్టీసి బస్టాండ్ కూడలి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అవినీతిలో అగ్రగామిగా ఉన్నాడని నల్లమట్టిని అమ్ముకుని వందల కోట్ల అక్రమ సంపాదన సంపాదించాడని ఇసుక బకాసురుడిగా పేరు పొందాడని ఆమె విమర్శించారు. ప్రతి పనిలో కమిషన్ల దందా ఉందని ఆమె ఆరోపించారు. ఇలాంటి అవినీతి ఎమ్మెల్యే మనకు అవసరమా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో మండలానికి ఒక గ్రామాన్ని దత్తత తీసుకున్నాడని దత్తత గ్రామాలకు దిక్కు, దివానం లేదని ఆమె విమర్శించారు.

## వినాయకుడి విగ్రహం దగ్గర అన్నదానం



**పెబ్బేరు,సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** వినాయక చవితి ఉత్సవాలు పెబ్బేరు మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ఘనంగా జరుపుకుంటున్నారు. పెబ్బేరు పురపాలక కేంద్రంలో అన్ని వార్డులలో కాలనీలలో వినాయక విగ్రహాలను దాతల సహకారంతో ఏర్పాటు చేస్తూ అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం పెబ్బేరు పురపాలక కేంద్రంలోని 12వ వార్డులో ఆంజనేయస్వామి ఆలయం దగ్గర ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాతలు 12వ వార్డు కౌన్సిలర్ మేకల సుమతి ఎల్లయ్య, సాయిరెడ్డి, నాగరాజు, రామచంద్రి, తదితరుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వందలాదిమంది అన్నదానం స్వీకరించారు. వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ కర్రి స్వామి, కౌన్సిలర్ రామకృష్ణతో పాటు పట్టణ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు వినాయక నిర్వాహకులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికి ఈ శ్రమ కార్డులు



ఈ శ్రమ కార్డులు అందజేస్తున్న అయ్యంగారిప్రభాకర్‌రెడ్డి

**గోపాల్‌పేట,సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** అర్హులైన పేదప్రజలందరికి ఈ శ్రమ కార్డులు అందజేయనున్నట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యంగారి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. గోపాల్‌పేట మండలం పొల్కెపాడు గ్రామంలో కేంద్ర ప్రభుత్వం నిరుపేదల కోసం ప్రవేశ పెట్టిన ఈ శ్రమ కార్డు కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ నిరుపేదలందరు ఈ శ్రమ కార్డును పొందాలని సూచించారు. ఈ కార్డు ప్రధాన లక్ష్యం కార్డు తీసుకున్న వారికి అనుకోకుండా ప్రమాదాలు జరుగితే ఈ కార్డు నుండి రూ.1లక్ష నుండి2లక్షలు కేంద్ర ప్రభుత్వం నుండి అందుతాయని వివరించారు. ఉచితంగా అందించే ఈ కార్డు నిరుపేదలందరు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు అరవిందరెడ్డి, ప్రధానకార్యదర్శికేశవులు,గ్రామబూత్‌అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు మెగా రక్తదాన శిబిరం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** లయన్స్‌క్లబ్ సీనియర్ సభ్యులు, రాంరెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వి.దామోదర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు వారి ఆధ్వర్యంలో గురువారం ఉదయం 8గంటల నుంచి 1 గంటల వరకు చారకొండ, కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రిలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు భైరి కరుణాకర్‌రెడ్డి, పీఆర్‌ఓ పాషలు తెలిపారు. యువతీ, యువకులు అధిక సంఖ్యలో విచ్చేసి రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలన్నారు. అదే విధంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని, శిశుమందిర్ పాఠశాలలో గతంలో చేసిన కంటి పరీక్షల్లో గుర్తించిన 13 మందికి ఉచితంగా అద్దాలను అందించినట్లు వారు పేర్కొన్నారు. అదే విధంగా చారకొండలో అన్నదాన కార్యక్రమం, కల్వకుర్తి లయన్స్ డయాగ్నోస్టిక్ సెంటర్‌లో ఉచిత మధుమేహ పరీక్షలు, వీటితో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు పేర్కొన్నారు.

## ఘనంగా లంబోదరునికి ప్రత్యేక పూజలు



**నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** వినాయక చతుర్థి సందర్భంగా వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన లంబోదర విగ్రహాలకు ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సంత బజారుకు వెళ్లే హాకీం వీధిలో త్రిదలన్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన విగ్రహం మండపంలో కాలనీ వాసులు ప్రతినిత్యం పూజలు నిర్వహిస్తూ తీర్థ ప్రసాదాలను పంపిణీ చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం నిర్వహించిన పూజా కార్యక్రమాలలో డీఎస్పీ మోహన్‌కుమార్ పూజలు నిర్వహించి నిర్వాహకులకు అభినందనలు తెలి పారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా కాలనీలో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విగ్రహాని ్న ప్రతిష్టిస్తూ ప్రతి సంవ త్సరం భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రాంతం సుబి.క్షంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడంతో పాటు వినాయక విగ్రహాన్ని ప్రతిరోజు వివిధ రూపాలలో అలంకరించడం జరుగుతుందని తెలిపారు. యూత్ సభ్యులు ప్రవీణ్, నిచల్‌సాయి, చంద్రకాంత్, రాకేష్, మణితేజ, విజయసాయి, భరత్, సురేష్, చందు, బిట్టు, మధు నంబి, అసిమ్, రాఘవేంద్ర, చరణ్, నాని, ఈశ్వర్, రోహిత్ పాల్గొన్నారు.

## 7వ రోజు వాసవి క్లబ్ వారోత్సవాలు



పదోతరగతి విద్యార్థులకు మోటివేషనల్ క్లాసులు తీసుకుంటున్న దృశ్యం

**మక్తల్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** వాసవి క్లబ్ వారోత్సవాల సందర్భంగా 7వ రోజు వాసవి స్టార్ క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర స్కూల్, ప్రభుత్వ బాలికల స్కూల్, ప్రభుత్వ హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్య అతిథిగా వివిన్ విశ్వనాథం, శ్రీనివాస్‌లచే మోటివేషనల్ క్లాస్‌లు ఇచ్చారు. అనంతరం వచ్చిన విద్యార్థులకు (పులిహోర), అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమానికి ఆలయ కమిటి అధ్యక్షుడు కట్ట సురేష్‌కుమార్, మనసాని నాగరాజు, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ మనసాని రంజిత్ కుమార్, సెక్రెటరీ ఆలంపల్లి రంగనాథ్, ట్రెజరర్ కల్వ నర్సింలు, వాసవి వనిత క్లబ్ డా.అశ్విని మనసాని, సెక్రెటరీ అలంపల్లి మేఘన, ట్రెజరర్ కల్వ అనూష, భాస్కర్,ఆలంపల్లి వెంకటేష్, మనసాని దేవి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ గ్రామ కమిటీ ఎన్నిక



**మహ్మదాబాద్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** గాదిర్యాల్ గ్రామంలో ముదిరాజ్ సంఘం గ్రామ కమిటి ఏకగ్రీవంగా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కమిటి అధ్యక్షులుగా గుడ్డెమెల్ల హనుమంతు, ప్రధాన కార్యదర్శిగా దేవనోల్ల కృష్ణయ్యలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన గ్రామ ముదిరాజ్ కమిటి అధ్యక్షులు హనుమంతు మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటి అధ్యక్షులు జెట్టి నర్సింలు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నీరెటి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు కొత్త గోపాల్ ముదిరాజ్, కొమిరె దస్తయ్య, ఊరేటి అశోక్, గ్రామ పెద్దలు పుట్టి శంకరయ్య, కెపోచ్ వెంకటయ్య, గాజు అంజిలయ్య, సిహెచ్ మల్లయ్య, పొగాకు అంజి, జూలపల్లి కేశవులు, చౌదరి, శ్రీను, చిన్న బుగ్గయ్య, యువకులు శ్రీను, కృష్ణ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కాలువ మరమ్మత్తు పనుల పరిశీలన



**పాన్‌గల్,సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని శాఖాపూర్ గ్రామ శివారులో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కెఎల్ఐ తెగిపోవడంతో రైతులు సాగు చేసున్న వరి పంటలు నీట మునగడంతో గ్రామ సర్పంచ్ మౌనిక తిరుపతి యాదవ్, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తెగిన కాలువ మరమ్మతులు చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించడంతో బుధవారం డిప్యూటీ తహసిల్దార్ చక్రపాణి మండల వ్యవసాయ అధికారి లు స్పందించి తెగిన కాలువలు పరిశీలించారు. వెంటనే జేసీబీ సహాయంతో కాల్వ తెగిన ప్రదేశంలో మట్టి నింపారు. కాల్వ తెగిన కారణంగా దాదాపు 6ఎకరాల వరి పంట నీట మునిగిందని సర్పంచ్ మౌనిక తిరుపతి యాదవ్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా కార్లు నీట మునిగిన పంటను పరిశీలించారు. నష్టాన్ని అంచనా వేసి జిల్లా అధికారులకు పంపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహేష్, విఈఓ లింగస్వామి, స్థానిక తెరాస నాయకులు తిరుపతి యాదవ్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నర్సింహగౌడ్ మృతి టిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు



**బిజినేపల్లి, సెప్టెంబర్7, ప్రభాతవార్త:** గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టిఆర్ఎస్ పార్టి సీనియర్ నాయకుడు పిఎసిఎస్ చైర్మెన్ బాల్‌రాజ్‌గౌడ్ సోదరుడు నర్సింహగౌడ్‌మృతి టిఆర్ఎస్ పార్టికి తీరని లోటు అని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి,యంఎల్‌సి కూచుకుళ్ళ దామోదర్‌రెడ్డిలు తమ ఆవేదన వ్యక్తం చేశారు,బుదవారం మండల కేంద్రంలో నరసింహ్మగౌడ్ సంస్మరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు నర్సింహ్మగౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళ ఆర్పించి కుటుంబాన్ని పరామర్శించారు ఆనంతరం వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టి నీతి నిజాయితి గల ఓ గోప్ప నాయకుని కోల్పోయిందని గుర్తుచేశారు,నర్సింహ్మగౌడ్ కుంటుంబానికి పార్టి పరంగా అన్ని విదాల ఆండగా ఉంటామని హమి ఇచ్చారు,ఆనంతరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రోగులకు పండ్లను పంపిణి చేశారు,వారి వెంటమార్కెట్ కమిటి చైర్మెన్ కిరణ్,యంపిపి శ్రీనివాస్‌గౌడ్,రైతు సమన్వయ సమితి మండల ఆద్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి,ఆయాగ్రామాల ప్రజాప్రతినిదులు ఉన్నారు.

## రక్తహీనతపై గర్భిణులకు అవగాహన

**బిజినేపల్లి, సెప్టెంబర్7, ప్రభాతవార్త:**మండల పరిధిలోని వట్టెం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుదవారం పాలెం కేవికే శాస్రవేత్త ఆపిషాజహన్ ఆధ్వర్యంలో గర్భిణీలకు రక్తహీనతపై అవగాహణ కల్పించారు,పోషణ వారం సందర్భంగా రావేప్ విద్యార్థులు నాటకం వేసి గర్భిణీలకు అవగాహణ కల్పించారు, గర్భిణీలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని తద్వార రక్తహీనతను తగించుకోవచ్చని తెలిపారు,ఈ కార్యక్రమంలో డా,సుజాత,హెల్త్ ఆపీసర్ రషీద్, ఆశావర్కర్లు,ఆంగన్‌వాడి టీచర్లు తదితరులు ఉన్నారు,



# దిష్టిబొమ్మలుగా వైకుంఠధామాలు

◆ కోట్ల రూపాయాల ప్రజాదనం దుర్వినియోగం

◆ ప్రజలకు అవగాహన కల్పించడంలో విఫలం



బోయాపూర్‌లో నిరుపయోగంగా ఉన్న వైకుంఠదామం

**బిజినేపల్లి.సెప్టెంబర్7, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి గ్రామాలలో వైకుంఠ దామాలు ఆందుబాటులోకి తీసుకువచ్చి శవాలను దహణం చేయాలనే ఉద్యేశంతో కోట్ల రూపాయలు వెచ్చించి వైకుంఠ దామాల నిర్మాణానికి పూనుకుంది,ఆనుకున్నట్లుగానే శరవేగంగా ఆదికారులను, ప్రజాప్రతినిదులను పరుగులు పెట్టించీ వైకుంఠదామాలను నిర్మించారు, వైకుంఠదామాలు నిర్మించి దాదాపు 5,6 సంవత్సరాలు ఆయిన ఇప్పటికి ఉపయోగంలోకి రాకపోవడంతో ప్రజలకు ఉపయోగపడాతాయని నిర్మించిన వైకుంఠదామాలు దిష్టి భోమ్మలుగా మిగిలిపోయాయని గ్రామాలలోని ప్రజలు విమర్శిస్తున్నారు,వైకుంఠదామాల నిర్మాణాల పేరుతో కోట్ల రూపాయాలు ప్రజా దనం దుర్వినియోగం ఆయిందని కోందరు విమర్శిస్తున్నారు ఒక్కోక్క వైకుంఠదామానికి 12.60లక్షలు వెచ్చించీ మండలంలో మొత్తం 32 వైకుంఠ దామాలకు గాను రెండు ఆసంపూర్తిగా ఉన్నాయి,ఇలా మొత్తం కోట్ల రూపాయాలు ప్రజాదనం దుర్వినియోగం ఆయిందని కోందరు ఆంటున్నారు, గ్రామాలలో నిర్మించిన వైకుంఠదామాలలో ఆన్ని రకాల సౌకర్యాలు ఉన్నా ఆవగాహణ లోపంతో ప్రజలు వాటిని ఉపయోగించకుండా ఇంకా పాత పద్ధతిలోనే దహణ సంస్కారాలు చేస్తున్నారు,ఆంతేకాకుండ కోన్ని చోట్ల నిర్మించిన వైకుంఠదామాలు గ్రామానికి 5,6 కిలోమీటర్ల దూరంలో నిర్మించడంతో పాటు ఒకేచోట మూడు,నాలుగు గ్రామాలకు వైకుంఠదామాలు నిర్మించడంతో పాటు వాటి దగ్గరికి పోవడానికి దారికూడ లేకపోవడంతో దిష్టి బోమ్మలుగా మిగిలిపోయాయని కోందరు ఆంటున్నారు,5,6 కిలోమీటర్ల దూరంలో నిర్మిస్తే శవాలను రెండు,మూడు గ్రామాలు దాటి ఎలా తీసుకుపోతామని కోందరు ఆసహణం వ్యక్తం చేశారు,వైకుంటదామాలు పూర్తయి 5,6 సంవత్సరాలు ఆయిన ఏ గ్రామంలో కూడ వాటిని ఉపయోగిస్తున్న ఆనవాలు కనిపించడం లేదు,ఇప్పటికైన ప్రజాప్రతినిదులు ఆదికారులు ప్రజలకు ఆవగాహణ కల్పించి వైకుంఠదామాలను వినిమోగంలోకి తీసుకురావలని ప్రజలు కోరుతున్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు ఘనంగా సన్మానం



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన దృశ్యం

**అచ్చంపేట అర్బన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** అమ్రాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్, ఆర్డీఓ పాండునాయక్‌లు పాఠశాలకు విచ్చేసి విద్యార్థులకు ఉచిత దుస్తుల పంపిణీ, జిల్లా కేంద్రంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు కె. శ్రీరామ్, కె. తుకారం, ఆర్. కౌశల్యలను పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మోతిలాల్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి ఉన్నత ఆశయంతో చక్కటి విద్యాబోధన కొనసాగించాలని అదేవిధంగా విద్యార్థులు ఉన్నత ఆశయంతో చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఈ ప్రాంతానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. అదే విధంగా పాఠశాలను సుందరవనంగా తీర్చిదిద్దిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండు కృషిని అభినందించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో విద్యాబోధన కోసం కృషి చేస్తున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను కొనియాడారు. విద్యార్థులకు చక్కటి విద్యనందిస్తున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. తర్వాత పాఠశాల ఆవరణలోనే జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్‌ను ఆర్డీఓ పాండును సన్మానించారు. కార్యక్రమంలో అమ్రాబాద్ తహసిల్దార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండు, ఎంఈఓ బాలకిషన్, ఎస్ఎంసి చైర్మన్ భాగయ్యగౌడ్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అనిల్‌కుమార్, శంకర్‌నాయక్, జేత్య, పుల్యానాయక్, మల్లీశ్వరి, కృష్ణవేణి, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అమరచింతలో కొనసాగుతున్న గుడిసెల ఉద్యమం



లబ్ధిదారుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

**అమరచింత,సెప్టెంబర్7 ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రంలో దుంపాయికుంటలో సర్వే నెంబర్ 586-87 భూమిలో ఇండ్లు లేని పేదలకు పట్టాలిచ్చి 25 ఏండ్లు గడుస్తున్న ఇండ్లులేని పేదలకు స్థలాలు చూపడంలో అధికారుల నిర్లక్ష్యాన్ని వ్యతిరేకిస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో 2వ రోజు లబ్దిదారులతో కలిసి ఆందోళన చేస్తూ పట్టాపొందిన లబ్దిదారులు భూమిలో ఉన్న ముళ్ల పొదలను చదునుచేసి గుడిసెలు వేసుకున్నారు. ఈ సందర్భంగా సీపీఎం మండలకార్యదర్శి జీఎస్ గోపి,సీపీఎం మండల నాయకులు బి.వెంకటేష్, సీపీఎం ఆర్ఎన్ రమేష్ సీపీఎం మండల నాయకులు అజయ్ మాటాడుతూ ప్రభుత్వం పట్టాలిచ్చిన స్థలాలు చూపకుండా 25 ఏండ్లు పేదలు ఎదురుచూసి అలసిపోయారని ఎమ్మెల్యే లకు అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని అధికారులు హామీలకే పరిమితమయ్యారని వారు అన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు పేదలకు న్యాయం చేయాలని పేదలకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వ భూమిలోనే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తూ గుడిసెలు వేసుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు పాల్గొన్నారు..

## ట్రాఫిక్ రూల్స్ పాటించండి.. జరిమానాలకు దూరంగా ఉండండి

### - గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ భాస్కర్



విజయ్‌భాస్కర్, ట్రాఫిక్ ఎస్ఐ (ఫైల్)

**గద్వాల సెప్టెంబర్7 ప్రభాతవార్త:** ట్రాఫిక్ నియమాలపై ప్రతి ఒక్క వాహనదారుడు అవగాహన కల్గి ఉండాలని గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ భాస్కర్ అన్నారు.గద్వాల పట్టణంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో బుధవారం ట్రాఫిక్ రూల్స్‌పై ఆటోమేటిక్ సిసి కెమెరాలపై అవగాహన కార్యాక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ.. నెంబం ప్లేట్ సరిగాలేని వాహనాలను అదుపులోకి తీసుకోని జరిమాన విధించడం మరియు కేసు నమోదు చేస్తామని అదేవిధంగా మైనర్‌లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని వాహనాల తనిఖీలో వాహనంకు సంబందించిన దృవపత్రాలను పరిశీలిస్తామన్నారు. ఎలాంటి దృవ పత్రాలు లేని వాహనాలను స్టేషన్‌కు తరలిస్తామని అన్నారు. వాహనదారులకు తమ వాహనంపై ఉన్న చాలన్‌ను మీసేవ, ఆన్‌లైన్, పోన్‌పే, గూగుల్‌పే, పేటియం ద్వారా కూడా చలనా చెల్లించవచ్చనని సూచించారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసన్ కల్గి ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడిపిన, త్రిబుల్ రైడింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని చర్యలు తీసుకుంటామని తెలిపారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్ ధరించి వాహనాలు నడపాలని అన్నారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాహనాలు నడిపే సమయంలో హెల్మెంట్ సిట్ బెల్టు ధరించి వాహనాల రాష్ డ్రైవింగ్ చేయరాదని పరిమితి వేగంలో వాహనాలను నడపాలని డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదని ప్రజలకు గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ భాస్కర్ అవగాహన కల్పించారు. అలాగే ఆటోమేటిక్ సిసి కెమెరాలపై కూడా వాహనదారులు అవగాహన కల్గి ఉండాలి. ట్రాఫిక్ నియంత్రణలకై గద్వాలలోని కృష్ణవేణి చౌరస్తా, రాజీవ్‌మార్గ్ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా పాత బస్టాండ్ కళాశాల రోడ్డు,గాందీచౌక్ ఆసుపత్రి రోడ్డు, కలెక్టర్‌రేటు మార్గం, ధరూర్ మెట్టు మార్గాలలో అత్యాదునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ సిసి కెమెరాలు వాహనదారులు ట్రాఫిక్ పోలీసులు కన్నుకప్పి సిగ్నల్ జంప్ చేసిన కొన్ని సందర్భంల్లో పోలీసులు లేరని ఇష్టానుసారంగా ట్రాఫిక్ రూల్స్ బ్రేక్‌చేసిన నెంబర్ ప్లేట్ లేకుండా వెళ్లిన, మైనర్లు వాహనం నడిపిన, ఆయా పాయింట్ల వద్ద ఉన్న కెమెరాల్లో బంధించి సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానం చేసి జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ చేరవేస్తాయి. దాని ఆధారంగా వాహనదారలకు ట్రాఫిక్ ఉల్లంఘన,అతడి ప్రవర్తనబట్టి జరిమాన విధించడం జరుగు తుందని తెలియజేశారు. వాహనదారులుట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ గమ్యాన్ని సురక్షితంగా చేరాలని గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ భాస్కర్ అన్నారు.

## విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన



పాన్‌గల్ కళాశాలలో అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఐ నాగన్న

**పాన్‌గల్,సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పాన్‌గల్ ఎస్ఐ నాగన్న ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎస్ఐ నాగన్న, కళాశాల ప్రిన్సిపల్ ప్రకాశం శెట్టి మాట్లాడారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు పెరిగిపోయాయని విద్యార్థులు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు వహించాలన్నారు. బ్యాంకు ఖాతా వివరాలను ఇతరులకు తెలియకుండా గోప్యంగా ఉంచుకోవాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీల పేరుతో మోసాలకు పాల్పడే అవకాశం ఉందని ఎవరికి కూడా ఓటీపీలు చెప్పవద్దని తెలిపారు. సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన పొంది ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్ఐ నాగన్న సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సుదర్శన్ రెడ్డి, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు

## గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

**ఖిల్లాఘనపురం,సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన భర్త వెంకటయ్య వయస్సు 49 గల్లంతైన వ్యక్తి మృతదేహం బుధవారం ఉదయం వాగులో లభ్యమయింది గత మూడు రోజులుగా పోలీస్ సిబ్బంది గల్లంతైన మృతదేహం కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. చెక్ డ్యాం సమీపంలో ముళ్లపొదలను తొలగించడంతో మృతదేహం పైకి తేలింది. విశ్వసనీయ సమాచారం మేరకు అధికారులు ప్రజాప్రతినిధులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికితీసి అక్కడే పోస్ట్ మార్ట్ నిర్వహించి కుటుంబ సభ్యులకు మృతదేహం అందించారు. మృతుడికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. వారి కుటుంబ సభ్యులు ఆర్థిక పరిస్థితిలో పెట్టుకొని ప్రభుత్వం ఆర్థికంగా సాయం అందించాలని గ్రామస్తులు కోరారు. కుటుంబ సభ్యులు కన్నీరు విలపించారు.

## 16వ వార్డులో పందుల స్వైర విహారం

● పంది దాడిలో గాయపడిన చిన్నారి

**గద్వాల క్రైమ్ సెప్టెంబర్7 ప్రభాతవార్త:** ఐజ పట్టణ మున్సిపాలిటి పరిధిలోని ఎస్సీ కాలని 16వ వార్డు నందు పందులు స్వైర విహారంతో ఇంటి ముందు ఆడుకుంటున్న రెండేళ్ల నిత్య అనే చిన్నారి( తుంకుంట నాగమ్మ మనవరాలు) ఒక పెద్ద పంది చిన్నారిని నోటితో పట్టుకొని ముళ్లకంపలోకి ఈడ్చుకుపోతుండగా కొందరు అక్కడే ఉన్న కాలనీవాసులు వెంటనే పాపను పంది బారినుండిరక్షించారు.ఈసంఘటనను చూసినకాలనీవాసులు పందులు బారి నుండిచిన్నారులను ఎలా కాపాడుకోవాలో భయాంధోళనకు గురవుతున్నారు.ఇట్టి విషయంపై మునిసిపాలిటి కిమిషనర్ మరియు సంబంధిత అధికారులు వెంటనేస్పందించి పందులు స్వైర విహారాన్ని అరి కట్టి చిన్నారుల ప్రాణాలను ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కాలనీవాసులు కోరుతున్నారు.ఐజ మున్సిపాలిటి కమిసినర్ నిర్లక్ష్యంకారణంగానే ఇలాంటి సంఘనలు జరుగుతున్నాయి. మున్సిపాలిటి చైర్మన్ వార్డుల్లోనే పందుల వల్ల పసిపిల్లలప్రాణాలకురక్షణలేకపోవడందురదృష్టకరంఅని ప్రజలు వాపోతున్నారు.

## జడ్పిటిసి గ్రామానికి రాకపోకలు బంద్

**అడ్డాకుల, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** అడ్డాకుల జడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి స్వంత గ్రామమైన పెద్దమునగాల్ చేడ్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి చిన్నమునగాల్ చేడ్ మెరువు చెరువు అలుగు పారటంతో పెద్దమునగాల్ చేడ్ గ్రామానికి వెళ్లే దారిపై నీటి ప్రవా హం ఎక్కువకావటంతో బుధవారం ఉదయం 8 గంటల వరకు రాకపోకలు నిలిచిపోయాయి. పాఠశాల విద్యార్థులు ఒకరికి ఒకరు సాయం చేసుకుంటూ వరదను దాటి అడ్డాకుల పాఠశాలకు వచ్చారు. గత సంవత్సరం కూడా ఇలాగే చెరువు అలుగు పారటంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. ఇప్పటికైనా జడ్పిటిసి గారు స్పందించి మిని బ్రిడ్జి నిర్మించాలని పెద్ద మునగాల్ చేడ్ ప్రజలు కోరుతున్నారు.



నీటిలో నడుస్తున్న విద్యార్థులు

## ఘనంగా వినాయక నిమజ్జనోత్సవాలు



నిమజ్జనానికి ఊరేగింపుగా వెళ్తున్న గణనాథులు

**ఉట్కూర్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** ఉట్కూర్ మండలంలో బుధవారం సమిస్తాపూర్ గ్రామంలో ఏడురోజుల పాటు విశేష పూజలందుకున్న గణనాథుల నిమజ్జన వేడుకలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. చవితి నాటినుండి ఏడవరోజు వరకు వినాయకునికి నిత్యం వేదపండితులచే పూజలు నిర్వహించారు. భక్తుల విఘ్నాలను తొలగించే విఘ్నాధిపతి తదుపరి చవితి వరకు ఎలాంటి కష్టనష్టాలు ఎదురైనా వాటిని ఎదుర్కోవడానికి ధైర్యం నింపాలని గ్రామ ప్రజలు కోరారు. వినాయకుడి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యంతో ఉండాలని కోరుకున్నారు. ఏడు రోజుల ఆరాధనలో తెలిసి లేదా తెలియక ఏదైనా తప్పులు చేస్తే క్షమించమని ప్రార్థించారు.అనంతరం గణేష్ శోభాయాత్ర కన్నుల పండువగా సాగింది. లడ్డు వేలం పాటలో చిన్న నర్సింహులు రూ. 10,500లకు లడ్డు, కొత్తింటి నరేందర్ 1200లకు పండ్లు దక్కించుకున్నారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో, రోడ్లపై ఘనంగా యువత డిజె డ్యాన్సులు, మేళతాళాల నడుమ అందరు ఉత్సాహంగా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఊరేగింపుగా బయలుదేరి గ్రామ సమీపంలో నిమజ్జనం చేశారు.

**దామరగిద్ద, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వినాయక నిమజ్జన కార్యక్రమాలు ఘనంగా ముగిశాయి. ముఖ్యంగా క్యాతన్‌పల్లి గ్రామ శివాలయం, ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో మోనేష్ స్వయంగా తయారు చేసిన వినాయక డెకరేషన్ అందరిని ఆకట్టుకునే విధంగా శివలింగంపై పాలధార దృశ్యం అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఆయా గ్రామాల యువకులు ఎంతో ఉత్సాహంగా వినాయక నిమజ్జనం చేశారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన భక్తులు, నాయకులు

**ఖిల్లాఘనపురం,సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గట్టుకాదుపల్లి గ్రామం అంజనగిరి క్షేత్రంలో స్వయంభువగా వెలసిన శ్రీఅలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో 7వ తేదీ సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు చేసినట్లు పూజారి కన్నయ్య తెలిపారు. ఆలయ అభివృద్ధిని కాంక్షిస్తూ వందలాది మంది భక్తులు 7వ తేదీన స్వామి వారిని దర్శించుకుంటున్నారని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి నిరంజన్ రెడ్డి నామినేషన్ పత్రాలకు వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేయించారని గుర్తు చేసుకున్నారు. ప్రతి నెల ఏడుకొండలలో వెలసిన తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకునే విధంగా అంజలి క్షేత్రంలోని వెంకటేశ్వర స్వామిని భక్తులు దర్శించుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, మండల తెరాస అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ లక్ష్మారెడ్డి, సర్పంచులు దేవేందర్, ఉమాలక్ష్మారెడ్డి, మండల టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పురేందర్ రెడ్డి, ఎస్ఎల్ మురళి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సుడిదోమ నివారణకై రైతులకు అవగాహన



రైతు పోలంలో కాలి బాటలు ఏర్పాటు చేస్తున్న రావేప్ విద్యార్థులు

**బిజినేపల్లి,సెప్టెంబర్7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామం లో రావేప్ విద్యార్థినిలు వరి పంటలో సుడిదోమ నివారణకై బుదవారం రైతు లకు ఆవగాహణ కల్పించారు,ఈ సందర్భంగా నరసింహ్మ ఆనే రైతు పోలం లో కాలి బాటలు ఏర్పరిచారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మడిలో నీటి మట్టం3,5 సెంటి మీటర్లు ఉన్నప్పుడే భాటలు తీయాలని బాటలు తీసేందుకు మడి పోడవును బట్టి తాడు పోడవును నిర్ణయించాలని ఆన్నారు, తాడును మడికి ఆ గట్టున ఒకరు ఈ గట్టున ఒకరు పట్టుకోని లాగి చివరలు పుల్లకు కట్టి ప్రతి రెండు మీటర్లకు 20 సెంటి మీటర్ల బాటలు తీయాలని దీని వలన మడిలో గాలి ఏక్కువగా ప్రవేశిస్తుందని తెలిపారు,దాన్ని బట్టి తగు నివారణ చర్యలు తీసుకోవచ్చని ఆన్నారు,వరి చేనులో బాటలుతీయడం వలన ఎక్కువ గాలి వరి చేనులోకి ప్రవేశించీ దుబ్బలకు ఆదిక ఆక్సిజన్ ఆందిస్తుందని తెలిపారు,దీని వలన కిరణ జన్య సంయోగ క్రీయ బాగ జరిగి మొక్కలు పచ్చదనంతో నిండి ఆదిక దిగుబడి పోందవచ్చని తెలిపారు, బాట లు తీసి బాటలో నడుస్తు ఏరువులు చల్లడం వలన చేనులో ఆన్ని దుబ్బలకు సమానంగా ఎరువులు ఆందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రావేప్ విద్యార్థినిలు వరలక్ష్మీ,ప్రత్యూష.శ్రీవిద్య,రష్మీ,దర్శిని,ఆకాంక్ష రైతులు పాల్గొన్నారు.

## విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలని బైక్ ర్యాలీ



**అచ్చంపేట అర్బన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** రాష్ట్ర విఆర్ఎ - జెఎసి పిలుపు మేరకు 45వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా అచ్చంపేట డివిజన్ స్థాయిలో అచ్చంపేట నుండి బల్మూర్, లింగాల వరకు 100 మందికి పైగా విఆర్ఎలతో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని జిల్లా విఆర్ఎ-జెఎసి జనరల్ సెక్రెటరీ ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. విఆర్ఎలు గొంతమ్మ కోరికలు ఏమి కోరడం లేదని, విఆర్ఎల బతుకులు చాలీ చాలని జీతాలతో నిత్యావసర ధరలతో కుటుంబాన్ని పోషించుకోలేక నానా ఇక్కట్లు పడుతున్నారు. ఇకనైనా తెలంగాణ ప్రభుత్వం మొండి వైఖరి విడిచి నిండు అసెంబ్లీలో ప్రకటించిన విఆర్ఎల పేస్కేల్ జిఓను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలిచిన విఆర్ఎలను విస్మరించడం తగదని వెంటనే ప్రభుత్వంఇచ్చిన హామీనినిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో అచ్చంపేట మండల విఆర్ఎ జెఎసి చైర్మన్ పరమేష్, విఆర్ఎ జెఎసి కో చైర్మన్ శోభారాణి, వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి సాజిత్, ప్రచార కార్యదర్శి రాంగోపాల్, శాంతయ్య, కోశాధికారి నిరంజన్, సభ్యులు రాములు, చిట్టయ్య, నిరంజన్, తవిటి ఆంజనేయులు, గువ్వ వెంకటేష్, చాంద్‌బి, హనుమంతు, మహేష్, శ్రీను, బుద్దుల ఆంజనేయులు, కవిత, ఉమా, అనిత పాల్గొన్నారు.

## జర్నలిస్టులను ఘన సన్మానం



**మక్తల్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల దినోత్సవం సందర్భంగా బుధవారం ఆలయంలో జర్నలిస్టులను వాసవి క్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వాసవి క్లబ్ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల సేవలను కొనియాడారు. వాసవి క్లబ్ కట్ట సురేష్ కుమార్ గుప్త, రంగనాథ్, మనసాని రంజిత్, పొర్ల విజయ్‌కుమార్, మనసాని నాగరాజు, హరికృష్ణ, వాసవి, వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

